
2లో

## పెళ్లి చేయలేదని కన్నతండ్రి నే కడతేర్చిన కొడుకు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 15 ఆదివారం సంపుటి : 27 సంచిక : 227

# జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం





అగ్ని న్యూస్, పెద్దారవీడు: జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, పేద వారి జీవితాల్లో వెలుగు నింపి వారి తలరాతను మార్చాలన్నదే సీఎం వైఎస్‌జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల కాలంలో ఎంతెంత లబ్ది పొందారో వివరాలతో కూడిన బుక్లెట్ ను లబ్దిదారులకు అందించారు. స్థానికులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాల మెరుగు కోసం సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వైసీపీ పాలనలో లంచాలకు,వివక్షలకు తావులేకుండా, కార్యాలయాల చుట్టూ తిరిగే దుస్థితి లేకుండా  గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులను  ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. జగనన్న మేనిఫెస్టోలోని ప్రతి హామీని అమలు చేసి ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారని, అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయని, ప్రతి గడపలోనూ సంతోషం 2లో

## ఎమ్మెల్యే అన్నాను ఉత్సవాలకు ఆహ్వానించిన కమిటీ ప్రతినిధులు


2లో

అగ్ని న్యూస్, కంభం:  కంభం శ్రీ కోటా సత్యమాంబ దేవి దేవస్థానం లో నవరాత్రులు ప్రారంభం అవుతున్న సందర్భంగా గిద్దలూరు  శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు ను వేడుకలకు హాజరు కావాలని ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానంపలికారు.

## సెలవుల్లో పాఠశాలలు తెరిస్తే కఠిన చర్యలు

### - రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు పద్మావతి



అగ్ని న్యూస్,ఒంగోలు: దసరా సెలవుల్లో  అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఎట్టి పరిస్థితుల్లోనూ పాఠశాలలు తెరవడానికి వీలులేదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి హెచ్చరించారు.శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆమె మాట్లాడుతూ పిల్లలకు వర్క్ షాపులు,సిలబస్‌పూర్తి కాలేదని నెపాలతో,పదో తరగతి ప్రత్యేక తరగతులు వంటివి నిర్వహిస్తున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికొస్తే, అటువంటి పాఠశాలల గుర్తింపును రద్దు చేయడమే కాకుండా, క్రిమినల్ చర్యలు చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్నామని చెప్పారు. ఎవరికి ప్రత్యేక మినహాయింపులు లేవన్నారు. విద్యార్థులు,వారి తల్లిదండ్రులు నేరుగా ఫిర్యాదులను 2లో

## పెళ్లి చేయలేదని కన్నతండ్రి నే కడతేర్చిన కొడుకు

అగ్ని న్యూస్,మార్కాపురం:తనకు పెళ్లి చేయలేదనే అక్కసుతో కన్నతండ్రిని, కుమారుడే హత్య చేసిన ఘటన మండలం లోని రాయవరంగ్రామంలో శనివారం చోటు చేసుకుంది రాయవరంలోని కనకదుర్గమ్మ కాలనీలో బాలభద్రాచారి అనే వ్యక్తి తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. ఇతడికి గురునారాయణ అనే కుమారుడు ఉన్నాడు. తనకు వివాహం కాలేదని మనస్థాపానికి గురైన గురునారాయణ... శనివారం తెల్లవారుజామున తన తండ్రి బాలభద్రాచారిని ఇంటి నుంచి బయటకు తీసుకువెళ్లాడు.పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న కత్తితో తన తండ్రి పై దాడి చేశాడు.గొంతు కోసి బాలభద్రాచారిని హతమార్చాడు. అనంతరం గరునారాయణ కూడా తన గొంతును కోసుకున్నాడు. అతని స్వల్ప గాయాలయ్యాయి. నిందితుడిని చికిత్స కోసం ఒంగోలులోని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన పై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆ ప్రదేశాన్ని మొత్తం పరిశీలించారు. ఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

వెల్లివిరుస్తోందన్నారు. ప్రస్తుతం జగనన్న ప్రభుత్వా నికి, గత చంద్రబాబు ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాలను ప్రజలు గమనించాలని, కేవలం అధికారం దాహంతో మోసగాళ్లు ఒక్కటై సీఎం జగనన్నను ఎదుర్కోవాలని చూస్తున్నారని అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రతి పక్షాలకు కడుపుమంట ఎందుకో అర్థం కావడం లేదని విమర్శించారు. దేశంలోని ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని., జగనన్నే మా భవిష్యత్తు, జగనన్నే మా ధైర్యమే అం టున్నారని తెలిపారు. మోసం చేయడం చంద్రబాబు నైజం, చెప్పిన మాట కు కట్టుబడి చిత్త శుద్ధితో హామీలు అమలు చేయడం సీఎం జగన్ నైజమని అన్నారు. అమ్మ ఒడి, రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, తదితర నవరత్నాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని, ప్రజా శ్రేయస్సు ధ్యేయం గా జగనన్న పాలన సాగిస్తున్నారని వివరించారు.వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆదరించి మరోసారి సీఎం చేసుకుంటే మరెన్నో సంక్షేమ పథకాలనుప్రవేశపెట్టి అదుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, సర్పంచ్ అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి,తహశీల్దార్ వెంకట కృష్ణా రెడ్డి,ఎంపీడీవో రాజ్ కుమార్, మండల అగ్రికల్చర్ అధికారి బుజ్జి బాయ్,విద్యుత్ ఏఈ రమేష్, ఏపీఓ సాంబ శివయ్య, ఏపీఎం శ్రీనివాసులు,పంచాయతీ రాజ్ ఏఈ రవీంద్ర రెడ్డి, సర్పంచులు రమేష్,సుబ్బయ్య,చిన్నోడు, ఆదం, ఎంపీటీసీలు,వైసీపీ నాయకులు వల్లెల ఈశ్వర్ రెడ్డి, నరాల రామచంద్ర యాదవ్,శౌంటి నాగార్జున రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అన్నాను ఉత్సవాలకు ఆహ్వానించిన కమిటీ ప్రతినిధులు

మార్కాపురం లోని ఎమ్మెల్యే అన్నా స్వగృహంలో శనివారం ఆయనకు ఆహ్వానం పలికారు కంభం కోటా సత్యమాంబ దేవి దేవస్థానం లో నవరాత్రులు ప్రత్యేకంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామంలో పాంప్లేట్ పంపిణీ చేశారు.

## సెలవుల్లో పాఠశాలలు తెరిస్తే కఠిన చర్యలు

మండల,జిల్లా విద్యా శాఖాధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు.1098 చైల్డ్ లైన్ కు,1092 కాల్ సెంటర్ కు సమాచారం అందించాలని పద్మావతి సూచించారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## ఉత్తమ బీసీ ఉపాధ్యాయునికి ఘన సన్మానం




అగ్ని న్యూస్,మార్కాపురం:బీసీల ఉన్నతిని కాంక్షిస్తూ 2011 నుంచి ఇప్పటివరకు బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తుల యొక్క గౌరవాన్ని పెంపొందిస్తూ బీసీ భవన్ ముందుకెళ్తుందని సంఘ అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ తెలిపారు.శనివారం బీసీ భవన్ లో స్పందన ఫౌండేషన్ వారు అందించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పిన్నిక ప్రసాద్ సన్మాన సభను బీసీ మిత్రులు నిర్వహించారు. సమాజంలో ఉన్నటువంటి ఉన్నత స్థానాన్ని గౌరవాన్ని పొందిన బీసీ మిత్రుల యొక్క గౌరవాన్ని ఇనుమడింప చేయడంలో భాగంగా ఇటువంటి సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పి ఎల్ పి యాదవ్ తెలిపారు. ఒక ఉత్తమ ఉపాధ్యాయుడిగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నటువంటి పిన్నిక ప్రసాద్ వంటి ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అచ్చయ్య,గౌడ సంఘ నాయకులు రంగస్వామి గౌడ్, రజక సంఘం నాయకులు శ్రీనివాసులు ,సూర్య బలిజ సంఘం నాయకులు మద్దెల సీతారామయ్య,పురుషోత్తం, నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘ నాయకులు డిపి వెంకటేశ్వర్లు, వంకేశ్వరం శ్రీనివాస్ ,నూర్ భాషా సంఘ నాయకులు ఆదాం సాహెబ్,డి మస్తాన్, ముదిరాజు సంఘ నాయకులు మర్రిబోయిన చిన్నయ్య, యాదవ సంఘ జిల్లా నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, ముంగమూరి పోలయ్య యాదవ్, పిన్నిక నాగేశ్వరరావు యాదవ్, బీసీసీ క్రిస్టియన్ సంఘ నాయకులు రాజకుమార్, న్యాయవాదులు విజయవర్ధన్, నాగార్జున యాదవ్, పిన్నిక శివకుమార్, బండ్లమూడి కాశి రాజు,, పిన్నిక కృష్ణ, దొండపాటి వెంకటేశ్వర్లు, జింకల నరసింహారావు, మీసాల గంగయ్య,తాళ్ల అల్లూరయ్య,నాగం రామకృష్ణ,బుర్రి వెంకటేశ్వర్లు ఓబీనబోయిన లక్ష్మీనారాయణ బీసీలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించండి - ప్రాణాలను కాపాడుకోండి



అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కెట్ యార్డు సమీపంలో గల జాతీయ రహదారిపై పట్టణ ఎస్ఐ కోటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేశారు. హెల్మెట్ ధరించకుండా సరైన పత్రాలు లేకుండా అతివేగంగా వెళుతున్న వాహన చోదకులకు ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనంపై ప్రయాణించరాదని, సరియైన పత్రాలు లేకుండా రోడ్డుపైకి వాహానాలను తీసుకురాకూడదని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు వహిస్తూరహదారులపై వాహనాలను నడపాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండారహదారులపై ప్రయాణించడం నేరమని అట్టి వారిపై తగినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.అవసరాలపై నిత్యం ప్రయాణం చేసే వాహనచోదకులు క్షేమంగా గమ్యం చేరాలంటే తప్పనిసరిగా జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈ తనిఖీలలో ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణుడు, హెడ్ కానిస్టేబుల్ అల్లావుద్దీన్,పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# దసరాకు ఊరు వెళుతున్నారా...




## జర జాగ్రత్త

### - ఎస్ఐ సుబ్బరాజు

అగ్ని న్యూస్, కొమరోలు:దసరా పండుగకు వేరే వూరికి వెళ్తున్నారా అయితే ఈ జాగ్రత్తలు తప్పకుండా తీసుకోని వెళ్లాలని కొమరోలు ఎస్ఐ సుబ్బరాజు సూచించారు. మండల ప్రజలకు దసరా పండుగ సందర్భంగా పలు సలహాలు సూచనలు ఇచ్చారు.పండుగ నిమిత్తం స్వగ్రామానికి గాని,వేరే గ్రామాలకు గాని వెళ్ళేవారు తప్పకుండా స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేసి వెళ్ళాలని తెలిపారు.లేదంటే తిరిగి వచ్చాక ఖంగు తినే పరిస్థితి ఎదురు కావచ్చని ఆయన హెచ్చరించారు.తాళాలు వేసి ఉన్న ఇళ్లు లక్ష్యంగా పెట్టుకొని దొంగలు రెచ్చిపోయే అవకాశం ఉంటుందని ఆయన గుర్తు చేశారు.గతంలో పండుగలకు తాళాలు వేసి సొంతూరికి వెళ్లిన వారి ఇళ్లలో దొంగలు మొత్తం దోచుకుపోయిన ఘటనలు చాలాఉన్నాయని,తరచూ పండుగల సమయంలో ఊరెళ్లి తిరిగి వచ్చాక దొంగతనం ఫిర్యాదులు అధికంగా అందుతుంటాయని,అన్నారు.కనుక ఇలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా ముందుగానే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని అన్నారు.తాళాలు వేసి వూర్లకు వెళ్ళేవారు వెళ్ళేముందు పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్తే పోలీసులు ఆ ఇంటిమీద నిఘా ఉంచటం జరుగుతుందని ఎస్ఐ సుబ్బరాజు తెలిపారు.

## మాజీ ఎంపిటిసి భర్త సుబ్బారావు మృతి



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని బొడపాడు మాజీ ఎంపీటీసీ భర్త, వైసిపి నాయకులు కె. సుబ్బారావు (53)అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈయన గత కొంత కాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. సుబ్బారావు మృతదేహాన్ని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# దసరా సెలవుల్లో జాగ్రత్తలు తీసుకోండి

### - ఎస్ఐ సైదులు



అగ్ని న్యూస్,పొదిలి:దసరా పండుగకు వేరే వూరికి వెళ్తున్నారా అయితే ఈ జాగ్రత్తలు తప్పకుండా తీసుకోని వెళ్లాలని పొదిలి ఎస్సై జి. వెంకట సైదులు సూచించారు. మండల ప్రజలకు దసరా పండుగ సందర్భంగా పలు సలహాలు సూచనలు ఇచ్చారు.పండుగ నిమిత్తం స్వగ్రామానికి గాని,వేరే గ్రామాలకు గాని వెళ్ళేవారు తప్పకుండా స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేసి వెళ్ళాలని తెలిపారు.తాళాలు వేసి ఉన్న ఇళ్లు లక్ష్యంగా పెట్టుకొని దొంగలు రెచ్చిపోయే అవకాశం ఉంటుందని ఆయన గుర్తుచేశారు.గతంలో పండుగలకు తాళాలు వేసి సొంతూరికి వెళ్లిన వారి ఇళ్లలో దొంగలు మొత్తం దోచుకుపోయిన ఘటనలు చాలా ఉన్నాయని,తరచూ పండుగల సమయంలో ఊరెళ్లి తిరిగి వచ్చాక దొంగతనం ఫిర్యాదులు అధికంగా అందుతుంటాయని, అన్నారు.కనుక ఇలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా ముందుగానే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని అన్నారు.తాళాలు వేసి వూర్లకు వెళ్ళేవారు వెళ్ళేముందు పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్తే పోలీసులు ఆ ఇంటిమీద నిఘా ఉంచటం జరుగుతుందని ఎస్ఐ జి. వెంకట సైదులు తెలిపారు.

# దొంగలు వస్తారు జాగ్రత్త - ఎస్ఐ పులి రాజేష్




అగ్ని న్యూస్, కంభం :పోలీసులు, ప్రజలకు దసరా పండుగ సందర్భంగా పలు సలహాలు సూచనలు తెలిపారు.పండుగ నిమిత్తం స్వగ్రామానికి వెళ్ళేవారు తప్పకుండా స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేసి వెళ్ళాలని తెలిపారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లు లక్ష్యంగా దొంగలు రెచ్చిపోయే అవకాశం ఉంటుందని కంభం ఎస్సై పులి రాజేష్ తెలిపారు. గతంలో పండుగలకు తాళాలు వేసి సొంతూరికి వెళ్లిన వారి ఇళ్లలో దొంగలు మొత్తం దోచుకుపోయిన ఘటనలు ఉన్నాయని, తరచూ పండుగల సమయంలో ఊరెళ్లి తిరిగి వచ్చాక దొంగతనం ఫిర్యాదులు అధికంగా అందుతుంటాయని, అన్నారు.కనుక ఇలాంటి పరిస్థితులు ఎదురవకుండా ముందుగానే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని అన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

### వైయస్ఆర్ క్రాంతి పథం ఆధ్వర్యంలో

# పెరటి కోళ్లు పంపిణీ




అగ్ని న్యూస్, తర్లుపాడు:మండల కేంద్రం తర్లుపాడు లోని స్థానిక వెలుగు కార్యాలయం లో వై. యస్. ఆర్ క్రాంతి పదం వారి ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులకు 100 యూనిట్లను పెరటికోళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీయం పిచ్చయ్య మాట్లాడుతూ ఈ పెరటి కోళ్ల ద్వారా వచ్చే గుడ్లను ముఖ్యంగా గర్భవతులు బాలింతలు చిన్న బిడ్డలకు ఎంతగానో ఆరోగ్యపరంగా ఉపయోగపడతాయని, ఈ కోళ్లను సక్రమంగా పెంచుకొని వాటి ద్వారా వచ్చే గుడ్ల ద్వారా మహిళలకు మంచి ఆరోగ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ పెరటి కోళ్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం. డి పిచ్చయ్య సిసి సాయిలు, వివోఏ లు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### సౌత్ జోన్ హాకీ టోర్నమెంట్ కి ఎంపికైన

# మైనంపాడు విద్యార్థిని



అగ్ని న్యూస్, ఒంగోలు: మైనంపాడు ప్రభుత్వ జూనియర్ బాలికల కాలేజ్ కి చెందిన ఇంటర్ ఫస్టియర్ విద్యార్థి ఆకుల భవ్య శ్రీ సౌత్ జోన్ హాకీ టోర్నమెంట్ కి ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారిని ఈ నెల 17వ తేదీ నుండి 24వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రం చెన్నై లో మేజర్ రాధాకృష్ణ హాకీ స్టేడియంలో జరగబోయే ఒకటో సౌత్ జోన్ హాకీ టోర్నమెంట్లో పాల్గొంటుందని పీఈటీ తిరుమల శెట్టి రవి కుమార్ (హాకీ రవి) తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు డివియల్ నరసింహారావు, విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, గొడుగు మస్తాన్, హాకీ క్లబ్ మైనంపాడు అధ్యక్షులు గొడుగు కాలేషా, స్కూల్ స్టాప్ ఓబుల్ పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారిణి జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ కె. వనజ అభినందించారు.

# బాబు ఆరోగ్యం బాగుండాలని పూజలు



అగ్ని న్యూస్, మార్కాపురం:ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ తో జైల్లో అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో వారు త్వరగా కోలుకోవాలని ఈరోజు మార్కాపూర్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం దగ్గర ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో తెలుగుదేశం నాయకులు హనుమాన్ చాలీసా చదివి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం “బాబుతో నేను ఇంటింటికి ప్రచారం “ కార్యక్రమం పట్టణంలోని 6 వ వార్డ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు ఇంటింటికి వెళ్లి బాబుతో నేను కరపత్రాలు పంచుతూ చంద్రబాబు నాయుడు, అక్రమ అరెస్టు గురించి వివరిస్తూ 9261292612 ఫోన్ నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి ,రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు మౌలాలి, కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, పిన్నిక శివ, పిన్నిక మల్లికార్జున,గఫార్ , గులాబ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విరాట్ నగర్ లో టీడీపీ నిరసన కార్యక్రమం





అగ్ని న్యూస్, పొదిలి:రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరావు ఆధ్వర్యంలో పొదిలి పట్టణంలోని విరాట్ నగర్ లో శనివారం టీడీపీ నాయకులు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ నిరసనగా డోర్ టు డోర్ కార్యక్రమంలో చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే విరాట్ నగర్ లోని సమస్యలను సొంత నిధులతో అభివృద్ధి చేస్తాం అని నాయకులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు పెదబాబు, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆపస్ జిల్లా నూతన కమిటీ ఎంపిక

### అధ్యక్షులు గా మల్లికార్జున, కార్యదర్శి గా దిలీప్ చక్రవర్తి





అగ్ని న్యూస్,ఒంగోలు: ఆపస్ ప్రకాశం జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గా కె. మల్లికార్జున రావు, టి. దిలీప్ చక్రవర్తి ఎన్నిక.2023-26 సంవత్సరాలకు గాను ఆపస్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులుగా కె. మల్లికార్జున రావు, టి. దిలీప్ చక్రవర్తి ఎన్నికయినట్లు జిల్లా ఎన్నికల అధికారి కె. వెంకటేశ్వర్లు రెడ్డి తెలిపారు. ఎకెవికె కళాశాలలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో పై ఎన్నిక జరిగినదని, జిల్లా కోశాధికారిగా బివియస్ గుణప్రసాద్, ఉపాధ్యక్షులుగా కె శంకరరావు, ఎస్. నాగప్రసాద్, వివిఎస్ఎన్ మూర్తి, యం. గీత, బి. కళ్యాణి, కార్యదర్శులు గా అర్. పెదరాయుడు, ఎంఎన్ఎస్ ఆంజనేయులు,వి.రమణయ్య,కె. శ్రీనివాసులు,పి. ఎల్. న్. ప్రసూన, జే. రమాదేవి,కార్యవర్గ సభ్యులుగా పి.వి.నారాయణ, కె. జైహింద్ రెడ్డి,పి. లోక నాద%శీ%, టి. శేషారావు, కె.సుబ్రహ్మణ్యం, డి. అనురాధ, ఎం. సంధ్యారాణి,కార్యాలయ కార్యదర్శిగా కె. నరసింహం.ఒంగోలు డివిజన్ కార్యదర్శిగా వి. చంద్రశేఖర్, మార్కాపురం డివిజన్ కార్యదర్శిగా వి.శివకుమార్,కనిగిరి డివిజన్ కార్యదర్శి గా ఎవి.నారాయణ ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## నేటి నుంచి గౌడ్రాలికొండ లో నవరాత్రి ఉత్సవాలు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని రాజంపల్లి సమీపంలో ఉన్న గౌడ్రాలికొండ తిరుమలనాథ స్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాలు నేటి నుంచి ఘనంగా ప్రారంభమవుతున్నాయిఈ నెల 24వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయి అని ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి తెలిపారు. భక్తులు ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.










ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)